## నియమావళికి లోబడే ఖర్చు చేయాలి

● ఎన్నికల సాధారణ పరిశీలకుడు చౌహాన్




సమావేశంలో మాట్లాడుతున్న ఎన్నికల పరిశీలకుడు చౌహాన్

మక్తల్‌టౌన్, నవంబర్16: అసెంబ్లీ ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల కమిషన్ నియమావళికి లోబడి ఖర్చులు చేయాలని అసెంబ్లీ ఎన్నికల సాధారణ పరిశీలకుడు బీపీచౌహాన్, ఎన్నికల ఖర్చు పరిశీలకులు అభిషేక్ దేవల్ అన్నారు. గురువారం మక్తల్ తాసీల్దార్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి మయాంక్ మిట్టల్, కలెక్టర్ శ్రీహర్ష అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ అభ్యర్థులు ప్రచార సమయంలో చేసే ప్రతి ఖర్చును లెక్క చూపించాలన్నారు. ఎన్నికల కమిషన్ నియమావళి ప్రకారంగా ఖర్చు ఉండాలని, నియమావళిని ఉల్లంగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో ఎన్నికల పోలీస్ పరిశీలకుడు బీఎస్.ధ్రువ, ఎస్పీ యోగేశ్ గౌతమ్, రాజకీయపార్టీ నాయకులు చిట్టెం సుచరితారెడ్డి, రవికుమార్, వర్కటమ్ జగన్నాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు

● రిటర్నింగ్ అధికారి మయాంక్ మిట్టల్

మక్తల్‌టౌన్, నవంబర్16: అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా మక్తల్ నియోజకవర్గం బరిలో నిల్చిన 11మంది అభ్యర్థులకు ఎన్నికల సంఘం గుర్తులు కెటాయించినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ గురువారం ప్రకటనలో తెలిపారు. భారత రాష్ట్ర సమితి అభ్యర్థి ప్రస్తుత ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డికి కారుగుర్తు, భహుజన్ సమాజ్‌వాది పార్టీ అభ్యర్థి వర్కటం జగన్నాథ్‌రెడ్డికి ఏనుగు, భారతీయ జన తాపార్టీ అభ్యర్థికి కమలం, భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి హస్తం, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి గవినోళ్ల వెంకటేశ్వరెడ్డికి సింహం, ధర్మసమాజ్ పార్టీ అభ్యర్థి దశరత్ కుమార్‌కి టార్చ్, స్వతంత్ర అభ్యర్థులు అనిల్‌కు చపాతీరోలర్, పాతింటి విష్ణు వర్ధన్‌రెడ్డికి రోడ్‌రోలర్, ఎం.బాలకృష్ణకు బ్యాట్, భరత్ కుమార్‌కు కెమేరా, కే.లక్ష్మన్నకు కంప్యూటర్ గుర్తులు కెటాయించినట్లు తెలిపారు.

## ఓటరు స్లిప్పుల పంపిణీ

ఊట్కూర్, నవంబర్ 16: మండలంలోని అన్ని గ్రామాల్లో బూత్‌లెవల్ అధికారులు ఓటర్లకు గురువారం ఓటరు స్లిప్పులు పంపిణీ చేశారు. ఎడవెల్లి, పెద్దపొర్ల గ్రామాల్లో చేపట్టిన ఓటరు స్లిప్పుల పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీడీవో, సెక్టోరల్ అధికారి రమేశ్‌కుమార్ పరిశీలించి బీఎల్‌వోలకు సూచనలు చేశారు. ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లకు విధిగా స్లిప్పులు అందజేయాలని సూచించారు. ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# మైనార్టీలను నట్టేట ముంచిన కాంగ్రెస్

● ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

● బీఆర్‌ఎస్‌లో చేరిన ముస్లిం యువకులు



ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన ముస్లిం యువకులు

ఊట్కూర్, నవంబర్ 16: కాంగ్రెస్ పార్టీ ముస్లింలను నట్టేట ముంచిందని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం మండలకేంద్రానికి చెందిన ముస్లిం యువకులు భారీ సంఖ్యలో కాంగ్రెస్‌ను వీడి ఎమ్మెల్యే చిట్టెం సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి ఆయన గులాబీ కండువా వేసి పార్టీలోకి స్వాగతించారు. అనంతరం మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్‌ఎస్ కృషి చేస్తుందన్నారు. ముస్లింల సంక్షేమానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించి కారు గుర్తుకు ఓటేయించి తన విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ అశోక్‌కుమార్‌గౌడ్, సర్పంచ్ సూర్యప్రకాశ్‌రెడ్డి, పీఏసీసీఎస్ చైర్మన్ బాల్‌రెడ్డి, గంగాధర్‌చారి, మహేశ్‌రెడ్డి, షేక్‌షమి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా బొడ్రాళ్ల ప్రతిష్ఠాపన

●పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చిట్టెం దంపతులు, గిడ్డంగుల సంస్థ రాష్ట్ర చైర్‌పర్సన్ రజనీ



బొడ్రాళ్లకు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, సుచరితారెడ్డి దంపతులు

అమర చింత, నవంబర్ 16: పట్టణంలో బొడ్రాళ్ల (నాభిశిల)ప్రతిష్ఠాపన గురువారం వైభవంగా నిర్వహించారు. బొడ్రాళ్ల ప్రతిష్ఠాపనోత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి దంపతులు, మాజీ అడ్వకేట్ జనరల్ దేశాయ్ ప్రకాశ్‌రెడ్డి దంపతులు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్‌పర్సన్ రజనీసాయిచంద్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ ప్రజలు ఎల్లవేళలా ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. అంతకుముందు వేదపండితులు మంత్రోచ్ఛారణలతో యాగశాలలో హోమం, బొడ్రాళ్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేడుకల్లో పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని నవ ధాన్యాలు, పంచలోహాలు వేసి పూజలు చేశారు. అనంతరం బొడ్రాళ్లను పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ప్రతిష్ఠించారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దాతల సహకారంతో అన్న దానం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మగౌడ్ దంపతులు, బీఆర్‌ఎస్ నాయకులు, కేశం నాగరాజుగౌడ్, కమిటీ సభ్యులు విష్ణువర్ధన్‌రెడ్డి, తాటికొండ రమేశ్, కుమ్మరి శ్రీనివాసులు, జనార్ధన్, చాకలి నర్సింహా, కృష్ణారెడ్డి, రామ్మూర్తి పాల్గొన్నారు.

## విద్యార్థుల సామర్థ్యాలు వెలికితీయాలి

● డీఈవో అబ్దుల్‌ఘని

మాగనూర్, నవంబర్16: విద్యార్థులకు అర్థమయ్యేలా పాఠాలు బోధించి వారిలోని సామర్థ్యాలను వెలికితీయాలని జిల్లా విద్యాధికారి మహ్మద్ అబ్దుల్‌ఘని అన్నారు. మండలంలోని నేరడగం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న సమూదాయ సమావేశాన్ని గురువారం ఆయన ఏఎంవో విద్యాసాగర్‌తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎఫ్ఎల్ఎన్ 2.0 తొలిమెట్టు కార్యక్రమంలోని సోఫానాలను అనుసరిస్తూ బోధన సాగించాలని, అలాగే విద్యార్థుల సామర్థ్యాల పెంపునకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు వెంకటయ్య, డీఆర్పీ శ్రీకాంత్, ఆర్పీలు రాములు, ప్రశాంత్, బలరాం, తిమ్మన్న, సీఆర్పీ ఎల్లాగౌడ్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

కొత్తకోట, నవంబర్ 16: మండల కేంద్ర సమీపంలోని 44వ జాతీయ రహదారిపై గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందినట్లు ఎస్సై మంజునాథ్‌రెడ్డి తెలిపారు. శ్రీరంగాపురం మండలం కంచిరావుపల్లి తండాకు చెందిన ముత్యాలమ్మ (46) తన కుమారుడు రాత్లావత్ నీలపురితో కలిసి ద్విచక్రవాహనంపై విలియంకొండ తండాకు వచ్చి తిరిగి వెళ్తుండగా కొత్తకోట సమీపంలో ముత్యాలమ్మ బైక్‌పై నుంచి జారీ కింద పడి అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. ద్విచక్ర వాహనాన్ని అతివేగంగా నడపడంతో ఈ ప్రమాదం చోటు చేసుకున్నదని మృతురాలి సమీప బంధువు రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# చిట్టెం రామన్నను భారీ మెజార్టీతో గెలిపించాలి

● ఎమ్మెల్యే చిట్టెం సతీమణి సుచరితారెడ్డి

మక్తల్‌టౌన్, నవంబర్16:నియోజక అభివృద్ధి కోసం నిరంతరం ప్రజా క్షేత్రంలో ఉంటున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి సంక్షేమానికి వారధులు కావాలని ఎమ్మెల్యే సతీమణి సుచరితారెడ్డి అన్నారు. మక్తల్ మండలం సోమేశ్వర బండకు చెందిన మాజీ సర్పంచ్ కుర్వ సాబెన్న గురువారం తన అనుచరులతో కలిసి సుచరితారెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడూ వస్తుంటాయని అభ్యర్థిని చూసి ఓటేయాలన్నారు. నిరంతరం ప్రజా క్షేత్రంలో ఉంటూ, ప్రజలే తన కుటుంబ సభ్యులుగా భావించి అభివృద్ధికి పాటు పడుతున్న చిట్టెం రామన్నను భారీమెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు ఆశిరెడ్డి, ఎల్లాలింగాతదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మాటలు నమ్మొద్దు

- చిట్టెం చాణక్యరెడ్డి

నర్వ, నవంబర్16: కాంగ్రెస్ మాటలు నమ్మి మోస పోవద్దని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి తనయుడు చిట్టెం చాణక్యరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని జంగంరెడ్డి పల్లి, ఉందెకోడ్,యాంకి తదితర గ్రామాల్లో ఆయన స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాష్ట్రం, నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుకే ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ జయరాములు, జెడ్పీటీసీ జ్యోతి కిరణ్ ప్రకాశ్‌రెడ్డి, వైస్ ఎంపీపీ వీణావతి, విండో చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు లక్ష్మన్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి , నాయకులు అయ్యన్న, వెంకటరెడ్డి, విజయ్‌కుమార్, విష్ణువర్ధన్‌రెడ్డి, హన్మంతురెడ్డి నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్‌ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

మక్తల్ టౌన్, నవంబర్ 16: మక్తల్ మండలం దాసర్ దొడ్డి, గుర్లపల్లి, ఉప్పర్‌పల్లి, లింగంపల్లి, సోమేశ్వర్ బండ, రుద్రసముద్రం, సామనుపల్లిలో పాటు మక్తల్ పట్టణంలోని1, 3, 4, 5, 6, 7, 8,9,12, 14, 15 వార్డుల్లో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ కారుగుర్తుకు ఓటేసి నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు రాములు, మొగులప్ప, శ్వేతారెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు బీఆర్‌ఎస్ నాయకులు రాజుల ఆశిరెడ్డి, రాజు, విష్ణువర్ధన్‌రెడ్డి, వెంకటేశ్, మైమూద్, ప్యాట నర్సింహ, ఉస్సేన్ పాష, శ్రీనివాస్, మారుతి, నర్సింహ, కర్రెం కృష్ణ, శివారెడ్డి, రాజు, వెంకటప్ప, కర్రెం అంజనేయులు, రాధిక, సాధిక్, హరిలాల్, గిరిలాల్ తదితరులు పాల్గొన్నారు.

### ఊట్కూర్‌లో..

ఊట్కూర్, నవంబర్16: మండల కేంద్రంతో పాటు నిడుగుర్తి, బిజ్వారం, కొత్తపల్లి, తిప్రాస్‌పల్లి, మొగ్దుంపూల్ గ్రామాల్లో గురువారం జెడ్పీటీసీ అశోక్‌కుమార్‌గౌడ్, పీఏసీసీఎస్ చైర్మన్ బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ నాయకులు చిట్టెంకు మద్దతుగా ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటేయాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ అరవింద్‌కుమార్, నాయకులు సుధాకర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, గోవిందప్ప, విజయభాస్కర్‌రెడ్డి, జగదీశ్‌గౌడ్, వెంకటేశ్‌గౌడ్, ఒబేదుర్‌రహిమాన్, సమీఉల్లా ఖాన్, ఎంఐఎం నాయకులు ఇస్మాయిల్, విఖార్ తదితరులు పాల్గొన్నారు.

### కృష్ణలో..

కృష్ణ, నవంబర్ 16 : మండలంలోని గుడెబల్లూర్ గ్రామంలో సర్పంచ్ మహదేవమ్మ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి ఆంజనేయులుగౌడ్, ఉమ్మడి మాగనూర్ మండల ఇన్‌చార్జి లక్ష్మీకాంతగౌడ్‌తో కలిసి గురువారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షమ పథకాలు అందుతున్నాయని అడిగి తెలుసుకొని బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డిని మూడో సారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు గజ్జి ఆంనేయులు, అమరేశ్, శివరాజ్‌పాటిల్, తిమ్మప్ప, వెంకటేశ్, కిష్టప్ప, వెంకటేశ్, శంకరప్ప, విజయ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



నర్వ మండలంలో ప్రచారం చేస్తున్న చిట్టెం చాణ్యకరెడ్డి

### మాగనూర్‌లో..

మాగనూర్ నవంబర్16: మండలంలోని నేరడగంలో గురువారం బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు కారుగుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే చిట్టెంను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ అశోక్‌గౌడ్, నాయకులు ఈశ్వర్ యాదవ్, జమీల్ హమ్మద్, ఎల్లలింగ తదితరులు పాల్గొన్నారు.